## నాగార్జునసాగర్ అభివృద్ధికి వంద కోట్లు మంజూరు చేయాలి

**కేంద్రానికి విజ్ఞప్తి చేసిన ఎంపీ రఘువీర్ రెడ్డి**

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: నాగార్జున సాగర్, బుద్ధవనం అభివృద్ధికి 100 కోట్లు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి నల్గొండ ఎంపీ కుందూరు రఘువీరారెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం న్యూ ఢిల్లీలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తో వారి అధికార నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాగార్జున సాగర్, బుద్ధవనం అభివృద్ధి కోసం స్వదేశ దర్శన్ పథకం 2.0 క్రింద 100 కోట్లను మంజూరు చేయాలని వినతి

మిగతా 3లో..






# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ - సూర్యాపేట

యాదాద్రి భువనగిరి

NALGONDA - SURYAPET
yADADRI BHUVANAGIRI

శుక్రవారం, 06 డిసెంబర్ 2024


# లక్ష మందితో రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభ

## ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి

- రేపు రాజీవ్ ప్రాంగణంలో లక్ష మందితో బహిరంగ సభ
- గత ప్రభుత్వంలో పనులు చేయలేదు.. మా ప్రభుత్వం వచ్చాక వంద శాతం పనులు
- ఎస్ఎల్బిసి కి సిఎం 4540 కోట్లు పెంచి ఇచ్చారు
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- కావలసిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్, అధికారులకు ఆదేశం

2 లో

ప్రజా ప్రభుత్వం ఏర్పడి డిసెంబర్ 7 తో సంవత్సరం నిండుతున్న సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఎస్ఎల్బీసీ వద్ద ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల పక్కన రాజీవ్ ప్రాంగణం లో లక్ష మందితో రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఈనెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల నిమిత్తం వస్తున్న దృష్ట్యా గురువారం అయన ముఖ్యమంత్రి రాక ఏర్పాట్లను పరిశీలించారు.



# ప్రభుత్వానికి, ప్రజలకు మీడియా వారధిగా నిలవాలి

## సంచలనాల కోసం అవాస్తవాలు ప్రచారం చేయడం మీడియాకు అలవాటుగా మారింది



- దానివల్ల మొత్తం మీడియా ఇమేజ్ కు బంగం వాటిల్లుతుంది
- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి
- ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన గుత్తా
- గ్రాండ్ సక్సెస్ అయిన మెడికల్ క్యాంపు
- భారీగా తరలి వచ్చిన జర్నలిస్టులు

2 లో

# కుటుంబ తగదాలతో భూమి అమ్ముకున్న వృద్ధ దంపతులు

**భూమి రిజిస్ట్రేషన్ చేయడం లేదని తాసిల్దార్ తో తగాదాకు దిగిన జక్కిడి బాల్రెడ్డి దంపతులు**

- తాసిల్దార్ కారుకు అడ్డంగా బైఠాయించి ఆందోళనకు దిగిన వృద్ధులు
- తన కొడుకుకు తహసిల్దార్ వత్తాసు పలుకుతున్నాడని ఆరోపణ
- రిజిస్ట్రేషన్ చేయకుంటే ఆత్మహత్యకు చేసుకుంటామని హెచ్చరిక
- మానసిక ఒత్తిడికి గురి చేసిన తహసిల్దార్ పై ఫిర్యాదు చేస్తా
- చివరకు రిజిస్ట్రేషన్ చేసిన తహసిల్దార్ కృష్ణ

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 05, (ప్రజాజ్యోతి) : తన భూమిని తాను అమ్ముకుంటే తాసిల్దార్ రిజిస్ట్రేషన్ చేయడం లేదంటూ కారుకు అడ్డంగా కూర్చొని వృద్ధ దంపతులు ధర్నా చేసిన సంఘటన గురువారం సంస్థాన్ నారాయణపురం మండలం తాసిల్దార్ కార్యాలయంలో జరిగింది. ఈ సంఘటన వివరాలు బాధిత వృద్ధ దంపతులు

మిగతా 3లో..



# మహిళలు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యం

- రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ఉన్నది
- మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే వారి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 05(ప్రజాజ్యోతి)

పగిడిపల్లి లోని పాత డిఆర్డిఓ కార్యాలయంలో ప్రజా పాలన విజయోత్సవాలలో నేడు జిల్లా సమైక్య సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందని , తద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రుణాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. జిల్లాలో 17 మండల

మిగతా 3లో..



# లక్ష మందితో రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభ

- రేపు రాజీవ్ ప్రాంగణంలో లక్ష మందితో బహిరంగ సభ
- గత ప్రభుత్వంలో పనులు చేయలేదు.. మా ప్రభుత్వం వచ్చాక వంద శాతం పనులు
- ఎస్ఎల్బిసి కి సిఎం 4540 కోట్లు పెంచి ఇచ్చారు
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- కావలసిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్, అధికారులకు ఆదేశం

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
ప్రజా ప్రభుత్వం ఏర్పడి డిసెంబర్ 7 తో సంవత్సరం నిండుతున్న సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఎస్ఎల్బీసీ వద్ద ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల పక్కన రాజీవ్ ప్రాంగణం లో లక్ష మందితో రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఈనెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల నిమిత్తం వస్తున్న దృష్ట్యా గురువారం అయన ముఖ్యమంత్రి రాక ఏర్పాట్లను పరిశీలించారు.

అనంతరం నూతన వైద్య కళాశాల వద్ద మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ముందుగా సుమారు 1000 కోట్ల రూపాయలతో చేపట్టిన బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ చానల్స్ ప్రారంభిస్తారని తెలిపారు. 2008 లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఉదయ సముద్రం ప్రాజెక్టు కింద బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్ మంజూరు కాగా, 80 శాతం పనులు పూర్తయ్యాయని, అయితే గత ప్రభుత్వ హయాంలో పనులు పూర్తి చేయలేదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూటికి నూరు శాతం పనులను పూర్తిచేశామని తెలిపారు.బ్రాహ్మణ వెల్లేముల ద్వారా సుమారు లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని ,దీని ద్వారా గ్రౌండ్ వాటర్ పెరుగుతుందని, నార్కెట్ పల్లి వంటి ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా ఉన్న మండలానికి బ్రాహ్మణ వెల్లేముల ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఎస్ఎల్బిసి కి సైతం రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకించి రాష్ట్ర ముఖ్యమంత్రి





4540 కోట్ల రూపాయలు పెంచి మంజూరి ఇవ్వడం జరిగిందని, అమెరికా నుండి బోర్ మిషన్ కు సంబంధించి బేరింగ్ మంజూరు చేయించడం జరిగిందని, 4000 నుండి 6000 క్యూసెక్కుల నీటితో నాలుగు లక్షల ఎకరాలకు ఎస్ఎల్బీసీ ద్వారా సాగునీరు వస్తుందని తెలిపారు. నల్గొండ జిల్లాకు శాశ్వత పరిష్కారం కానున్నదని, శ్రీశైలం డెడ్ స్టోరేజ్ ద్వారా సాగునీటిని తీసుకోవచ్చని తెలిపారు. ముఖ్యమంత్రి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో యూనిట్ 2 ఎనర్జైజేషన్ ప్రారంభం తర్వాత నల్గొండ జిల్లా కేంద్రంలో ఎస్ఎల్బిసి గంధం వారి గూడెం వద్ద 275 కోట్ల రూపాయలతో నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాల ను ప్రారంభిస్తారని, అంతేగాక అక్కడే 40 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టనున్న నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అదేవిధంగా నల్గొండ జిల్లా కేంద్రంలో సెట్విన్ ద్వారా మహిళలకుద్దేశించిన స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్నీ ప్రారంభిస్తారని, లైబ్రరీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, కనగల్, తిప్పర్తి మండలాలకు జూనియర్ కళాశాలు మంజూరయ్యాయని, వాటికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

అలాగే నార్కెట్పల్లి, దామరచర్ల మండలాలకు డిసెంబర్ 9 తర్వాత జూనియర్ కళాశాలలు మంజూరు చేస్తూ జీఓ రానుందని మంత్రి వెల్లడించారు. పదికోట్ల రూపాయలతో ఎల్లారెడ్డిగూడెం వద్ద టూరిజం ద్వారా హరిత హోటల్ నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత 500 రూపాయలకే ఎల్పిజీ సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కింద 3600 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, రుణమాఫీ కింద 25 వేల కోట్ల రైతుల రుణాలు మాఫీ చేశామని, సంక్రాంతి తర్వాత రైతు భరోసాను ముఖ్యమంత్రి ప్రకటించనున్నారని, వచ్చే నెలలో మూసి ప్రక్షాళన కోసం 25 వేల కోట్ల రూపాయలతో టెండర్లు పిలిచి దశలవారీగా మూసి ప్రక్షాళనచేపట్టనున్నామని తెలిపారు.నల్గొండలో ఎస్ఎల్బిసి గంధం వారిగూడెం మెడికల్ కళాశాల పక్కన రాజీవ్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు లక్ష మంది ప్రజలు హాజరుకానున్నారని, ప్రజలందరూ స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున వచ్చి ప్రజా పాలన సంవత్సరం పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రాములు నాయ క్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, ఆర్డీవో అశోక్ రెడ్డి, డిఎస్పి శివారాం రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వానికి, ప్రజలకు మీడియా వారధిగా నిలవాలి

- దానివల్ల మొత్తం మీడియా ఇమేజ్ కు బంగం వాటిల్లుతుంది
- ప్రభుత్వానికి, ప్రజలకు మీడియా వారధిగా నిలవాలి
- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి
- ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసన హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన గుత్తా
- గ్రాండ్ సక్సెస్ అయిన మెడికల్ క్యాంపు భారీగా తరలి వచ్చిన జర్నలిస్టులు

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
ప్రభుత్వానికి, ప్రజలకు మీడియా వారధిగా నిలవాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. సంచలనం కోసం అవాస్తవాలు ప్రచారం చేయడం ఇప్పుడు కొన్ని మీడియాలకు అలవాటుగా మారిందని, దానివల్ల మొత్తం మీడియా ఇమేజ్ కు బంగం వాటిల్లుతుందన్నారు. గురువారం నల్గొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల హెల్త్ క్యాంపును గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం వార్తలు, వృత్తే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలు కూడా జర్నలిస్టులు చేపట్టడం అభినందనీయమన్నారు. కొత్తగా ఏర్పడిన నల్గొండ ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఇటీవల వనభోజనాలు కూడా ఏర్పాటు చేసుకొని ఒకచోట కలవడం శుభ పరిణామం అని.. జర్నలిస్టులకు ఎల్లవేళలా తాను అండగా ఉంటానని సుఖేందర్ రెడ్డి తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఏర్రెడ్ల చంద్రశేఖర్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమమే ధ్యేయంగా ప్రెస్ క్లబ్ పనిచేస్తుందని, ఇందులో భాగంగానే ఇటీవల కార్తీక వనభోజనాలు, ఇవాళ మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. కోరిన వెంటనే మెడికల్ క్యాంపు నిర్వహణకు ముందుకు వచ్చిన యశోద హాస్పిటల్, తమ విజ్ఞప్తి మేరకు కార్యక్రమానికి హాజరైన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి జర్నలిస్టు ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కాగా నల్లగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులు సుమారు 200 మంది తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి హెల్త్



క్యాంపును సద్వినియోగం చేసుకున్నారు. ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు మెడికల్ క్యాంప్ కొనసాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా యశోద ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రఫుల్ కిల్లారు, శిల్పారెడ్డి, చేతన్ వీరమనేని, రాఘవేందర్ గౌడ్, కమల్ తేజ్, భాను తేజ, వినీత జర్నలిస్టులను వారి కుటుంబ సభ్యులకు మెడికల్ చెక్ అప్ నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వైద్యులకు ప్రెస్ క్లబ్ కార్యవర్గం జ్ఞాపికలు అందజేసి, ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వంగాల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి గుండాల యాదగిరి, కార్యదర్శులు జూలకంటి అశోక్ రెడ్డి, మంజుల, ఉయ్యాల లింగయ్య, కార్యవర్గం కట్టా సుధాకర్, విజయభాస్కర్, ఉపేందర్, సయ్యద్, రామకృష్ణ, జిల్లా యాదయ్య, అశ్వక్ అహ్మద్, మదనా చారి, జాకీర్ అలీ, బజరంగ్ ప్రసాద్, రవీందర్ రెడ్డి, భాస్కర్, మీసాల శ్రీనివాస్, కనకయ్య, ప్రేమ్, హరి ప్రసాద్, సీనియర్ జర్నలిస్టులు గణేష్, జనార్ధన్ రెడ్డి, ఫణీంద్ర, ఎం. రాంప్రసాద్, సత్యనారాయణ, సోమ చంద్రశేఖర్, చిక్కుల యాదగిరి, శ్రీధర్, చాంద్, అతీక్ అహ్మద్, అంజయ్య, రమేష్, కోటగిరి రామకృష్ణ, కంది శ్రీను, భవాని ప్రసాదు, కారింగుల శ్రీను, ఖలీం, కత్తుల హరీ, స్రవంతి, రవి, వెంకట్, బాలరాజు, సాయి, ముచ్చర్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## వీధి దీపాల సమస్యను దగ్గరుండి పరిష్కరిస్తున్న పంచాయతీ కార్యదర్శి.

నడిగూడెం ,డిసెంబర్ 5 ,ప్రజా జ్యోతి:


మండల పరిధిలోని కరివిరాల గ్రామంలో వీధి దీపాలు వెలిగేందుకు పంచాయతీ కార్యదర్శి అన్వర్ దగ్గరుండి స్ట్రీట్ లైట్



లైన్ మరమ్మతులు చేయిస్తున్నారు. లైన్మెన్ లింగయ్య అసిస్టెంట్ లైన్మెన్ రాము గ్రామంలో స్ట్రీట్ లైట్ సమస్యలను పరిష్కరిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి ని గ్రామ ప్రజలు అభినందించారు.

## కోదాడ టౌన్ 3 ఎస్ఐగా లింగయ్య బాధ్యతలు స్వీకరణ

కోదాడ టౌన్ ,డిసెంబర్ 5( ప్రజా జ్యోతి):



కోదాడ టౌన్ 3 ఎస్సైగా లింగయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలో భాగంగా సూర్యాపేట జిల్లాలో విఆర్ లో పనిచేస్తున్న లింగయ్యను కోదాడ టౌన్ కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ%శీ% లో శాంతిభద్రతలకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు.

## నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మేడ సైదులు

దేవరకొండ,డిసెంబర్ 5



నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా దేవరకొండ నియోజకవర్గం నేరడు గొమ్ము మండలం పేర్వాల గ్రామానికి చెందిన మేడ సైదులు ఎన్నికయ్యారు గత సెప్టెంబర్ నెల లో యువజన కాంగ్రెస్ ఎన్నికల ఆన్లైన్లో నిర్వహించారు బుధవారం ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల విభాగం ఫలితాలను ప్రకటించారు దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే బాలునాయక్ ప్రధాన అనుచరుడుగా గుర్తింపు పొందిన మేడ సైదులు నల్లగొండ జిల్లాలోని 6 నియోజకవర్గాలలో అత్యధిక ఓట్ల మెజార్టీతో మేడ సైదులు గెలుపొందడంతో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు కాంగ్రెస్ నాయకులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు మేడ సైదులు మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలునాయక్ ఆశీస్సులతో నల్లగొండ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోని యువజన కాంగ్రెస్ నాయకులు నాకు 970 ఓట్లు వేసి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అత్యధిక మెజార్టీతో గెలిపించిన యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని నల్లగొండ జిల్లాలో బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని దేవరకొండ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి ఎదురులేని శక్తిగా తనవంతుగా కృషి చేస్తానన్నారు అన్నారు.

## నాగార్జునసాగర్ అభివృద్ధికి వంద కోట్లు మంజూరు చేయాలి

మొదటిపేజీ తరువాయి..

పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ చారిత్రక, సాంస్కృతిక, ప్రకృతి అందాలతో కూడిన ఈ ప్రదేశాలను గ్లోబల్ టూరిజం గమ్యస్థానాలుగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమన్నారు. ఎత్తిపోతల జలపాతం, నాగార్జున కొండ, బుద్ధవనం వంటి ప్రధాన ఆకర్షణల అభివృద్ధి, రహదారి మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఈకో ఫ్రెండ్లీ నివాసాల అభివృద్ధి తో పాటు, జాతీయ, అంతర్జాతీయ స్థాయి వినోద కార్యక్రమాలను ఈ ప్రాంతంలో నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ ప్రాంతాల అభివృద్ధి స్థానిక ఉద్యోగావకాశాలు పెంచడంతో పాటు తెలంగాణ పర్యాటక రంగాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లగలదని విశ్వసిస్తున్నానన్నారు. కేంద్ర మంత్రి ఈ ప్రతిపాదన పట్ల సానుకూలంగా స్పందించారని ఎంపీ రఘువీర్ రెడ్డి తెలిపారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

సమైక్య ద్వారా జిల్లా సమైక్యను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అన్నారు. బ్యాంకు ద్వారా రుణాలు తీసుకొని చిన్న చిన్న పరిశ్రమలు పెట్టుకొని ఆర్థికంగా మహిళలు స్థిరపడుతున్నారని అన్నారు. బలోపేతం చేయడానికి మహిళలకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రెండు జతల స్కూల్ యూనిఫామ్ లు కుట్టించే బాధ్యత మహిళా సంఘాలకు అప్పగించడం జరిగిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులను కూడా మహిళా సంఘాలకు ఇవ్వడం జరిగిందన్నారు మహిళలకు గృహ జ్యోతి,గృహలక్ష్మి, ఉచిత బస్సు సౌకర్యం, వంటి పథకాలను తీసుకు రావడం జరిగింది అన్నారు. జిల్లాలో ఐదు మహిళా శక్తి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మహిళ సంఘాలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. మహిళా శక్తి ద్వారా జిల్లాలో కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా సమైక్య అధ్యక్షురాలు రేణుక, డిపిఎంలు, ఏపీఎంలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






## కుటుంబ తగదాలతో భూమి అమ్ముకున్న వృద్ధ దంపతులు

మొదటిపేజీ తరువాయి..

జెక్కిడి బాల్రెడ్డి తెలిపిన ప్రకారం ఎలా ఉన్నాయి. జక్కిడి బాల్రెడ్డి తన భార్యతో కలిసి గురువారం తహసిల్దార్ కార్యాలయానికి 12 గంటలకు వచ్చినట్లు తెలిపారు. తన కొడుకు తో ఉన్న తగాదా వల్ల తనకున్న 40 ఎకరాల భూమిలో 36 ఎకరాలు కొడుకు కోడలు మనవడు కి రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. మిగిలిన నాలుగు ఎకరాల 10 గుంటల భూమిని తన అవసరాల నిమిత్తం అమ్మకానికి పెట్టినట్లు తెలిపారు. ఆ భూమినీ కొనుగోలుదారుకు రిజిస్ట్రేషన్ చేయడానికి బుధవారం స్లాట్ బుక్ చేయగా గురువారం 12 గంటలకు సమయం వచ్చిందన్నారు. స్లాట్ బుకింగ్ సమయానికి తాము కార్యాలయానికి వచ్చిన తహసిల్దార్ కృష్ణ రిజిస్ట్రేషన్ చేయకుండా తమని మానసికంగా




మాటలతో అనేక ఇబ్బందులు పెట్టాడని ఆరోపించారు. తన భూమిని తాను ఇష్టం ఉన్నవారికి అమ్ముకుంటానని ఎందుకు రిజిస్ట్రేషన్ చేయవని తాసిల్దార్ ఎం కృష్ణ తో జక్కిడి బాల్రెడ్డి దంపతులు తగాదాకు దిగారు. నా కొడుకు జెక్కిడి శ్రీనివాస్ రెడ్డితో తాసిల్దార్ కృష్ణ కుమ్మక్కై భూమిని అమ్ముకోకుండా రిజిస్ట్రేషన్ చేయకుండా అడ్డుకున్నాడని ఆరోపించారు. భూమిని రిజిస్ట్రేషన్ చేయకుంటే తాము కార్యాలయం ముందు ఆత్మహత్యాయత్నానికి సైతం పాల్పడతామని హెచ్చరించారు. తాసిల్దార్ కారుకు అడ్డుగా కూర్చుని ఆందోళనకు దిగారు. నాలుగు గంటల పాటు తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగిన జక్కిడి బాల్రెడ్డి దంపతులను నిలువరించడానికి తహసిల్దార్ కృష్ణ పోలీసులను





రప్పించారు. దీనితో మరింత కోపోద్రిక్తులైన ఆ వృద్ధులు నా భూమిని కొనుగోలు దారులకు రిజిస్ట్రేషన్ చేయకపోతే ఇక్కడి నుంచి కదిలేది లేదని పై అధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. దీనితో సమస్య తీవ్రమవుతుందని భావించిన తహసిల్దార్ చివరకు భూమి కొనుగోలుదారులకు రిజిస్ట్రేషన్ చేశారు. దీంతో మధ్యాహ్నం నుంచి జరిగిన ఆందోళన చివరకు సుఖాంతమైంది. రిజిస్ట్రేషన్ పూర్తయినా తనను మానసికంగా ఇబ్బందులకు గురిచేసిన తాసిల్దార్ పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానంటూ జక్కిడి బాల్రెడ్డి దంపతులు హెచ్చరించారు.

**తహసిల్దార్ కృష్ణ వివరణ..**

జక్కడి బాల్ రెడ్డి భూమి అమ్మకం విషయంలో అతని కొడుకు శ్రీనివాస్ రెడ్డి తన దృష్టికి భూ సమస్యను తెచ్చినందున అతనితో మాట్లాడుకోమని కొంత సమయం ఇచ్చానే తప్ప తాను రిజిస్ట్రేషన్ చేయనని చెప్పలేదని తాసిల్దార్ కృష్ణ వివరించారు. అంతలోనే వారు ఆందోళన చెందారని ఇది గమనించి తాను వెంటనే భూమి కొనుగోలు దారునికి రిజిస్ట్రేషన్ చేసినట్లు తాసిల్దార్ తెలిపారు.

## ఘనంగా ప్రపంచ మృత్తిక దినోత్సవం ..

నడిగూడెం ,డిసెంబర్ 5, ప్రజా జ్యోతి: నడిగూడెం మండల కేంద్రంలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ మృత్తిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా గత మూడు సంవత్సరాలనుండి అర ఎకరంలో రత్నవరం గ్రామానికి చెందిన ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న కన్నెబోయిన రామారావు ను ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ ఐ జి. అజయ్ కుమార్, వ్యవసాయ విస్తరణాధికారి పిచ్చయ్య, మాజీ ఎంపీటీసీ నలమాద నారాయణ రావు, రైతులు ఎం డి అఫ్జల్, పోలంపల్లి నాగేశ్వరావు, దున్న శ్రీను, దున్న లింగయ్య, ఎల్ల సత్యం, సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మెలుగూరి గోపయ్య, పాల్గొన్నారు.

## భూ సర్వేను తనిఖీ చేసిన సర్వే అండ్ ల్యాండ్ రికార్డు అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు



తిరుమలగిరి (సాగర్), డిసెంబర్ 05, (ప్రజాజ్యోతి): తిరుమలగిరి సాగర్ మండలంలోని చింతలపాలెం, తిమ్మాయిపాలెం, నెల్లికల్ గ్రామంలో కొనసాగుతున్న భూ సర్వేను గురువారం చింతలపాలెం, తిమ్మాయి పాలెం, నెల్లికల్ గ్రామ శివార్లలోని భూములను సర్వే అండ్ ల్యాండ్ రికార్డు అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామ శివారు లో ఉన్న పట్టా నెంబర్ హద్దు రాళ్లను సర్వే చేశామన్నారు. కాస్తు కబ్జాలో ఉన్న ప్రతి రైతులకు పట్టాలు చేస్తామని పేర్కొన్నారు. ఆయన వెంట డీఐ రమణయ్య, కాంగ్రెస్ యువజన నాయకులు మేరావత్ మునినాయక్, సర్వేయర్ హరీష్, విజయ్, రాము, శోభన్, ప్రతాప్, జైహింద్ తదితరులున్నారు.

## నల్లగొండ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ తిరుగుడు రవిని సన్మానించిన మంత్రి వెంకట్ రెడ్డి

నార్కట్ పల్లి డిసెంబర్ 5( ప్రజా జ్యోతి) : యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెకరెటరీగా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అత్యధిక మెజారిటీతో గణ విజయం సాధించిన నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి కొండపాకని గూడెం గ్రామానికి చెందిన తిరుగుడు రవిని స్థానిక న్యూ వివేరా హోటల్లో రోడ్డు భవనాల%డ% సినిమా ఫోటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ఆయనను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, బ్రహ్మణపురం సత్తి, కొండపాకనిగూడెం గ్రామ( మాజీ) సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్, తిరుగుడు నగేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బాలికల స్థాయి నుంచే క్రమశిక్షణ పట్టుదలతో ఉన్నత స్థాయికి చేరుతారు: సీపీడీఓ ఉదయ శ్రీ

నిడమనూరు, డిసెంబర్05(ప్రజాజ్యోతి ): నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, బాలికల స్థాయి నుంచే క్రమ శిక్షణ పట్టుదలతో చదువుకొని ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని సీపీడీఓ ఉదయ శ్రీ అన్నారు. గురువారం నిడమనూరు



మండలంలోని టీవీస్ మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మహిళాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అంగన్ వాడీ సిబ్బందితో కలిసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీపీడీఓ మాట్లాడుతూ.. పలు బాలల చట్టాలపై అవగాహన కల్పించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, చదువులపై శ్రద్ధ వహించాలని, చదువులతోనే ప్రత్యేకమైన గుర్తింపు వస్తుందన్నారు. బాలికలు చదువుతో పాటు ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. తమ చుట్టు ఉన్న



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే టీవీస్ మోడల్ స్కూల్లో, నిడమనూరు తహసీల్దార్ కృష్ణయ్య అకస్మికంగా తనిఖీ చేసి వంటు సరుకులు, పరిసరాలు పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎసీడీసీఓ సువర్ణ, అంగన్ వాడీ సూపర్ వైజర్లు సైదాబేగం. రాజా రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు

# అశ్విన్‌కు తుది జట్టులో చోటు దక్కేనా?

ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు తుది జట్టులో చోటు దక్కే అవకాశాలు కనిపించడం లేదు. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో ఏకైక స్పిన్నర్‌తో బరిలోకి దిగిన టీమిండియా.. వాషింగ్టన్ సుందర్‌కు అవకాశం కల్పించింది. సీనియర్ స్పిన్నర్లు అయిన రవీంద్ర జడేజా, అశ్విన్‌లను బెంచ్‌కే పరిమితం చేసింది. శుక్రవారం(డిసెంబర్ 6) నుంచి అడిలైడ్ వేదికగా పింక్ బాల్ టెస్ట్ జరగనుంది. ఈ మ్యాచ్‌కు ముందు జరిగిన పింక్ బాల్ ప్రాక్టీస్ మ్యాచ్‌లోనూ అశ్విన్‌కు అవకాశం దక్కలేదు. రెండో స్పిన్నర్‌గా జడేజాకే అవకాశం ఇవ్వగా.. అతను కొన్ని ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశాడు. బ్యాటింగ్ సామర్థ్యం కలిగిన వాషింగ్టన్ సుందర్‌తో పాటు జడేజాకే టీమిండియా మేనేజ్‌మెంట్ ప్రాధాన్యత ఇస్తోంది. ఒకవేళ రెండో స్పిన్నర్‌ను తీసుకున్నా.. జడేజాకే అవకాశం దక్కనుంది. న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై జరిగిన మూడు టెస్ట్‌ల సిరీస్‌లో అశ్విన్ పేలవ ప్రదర్శన కనబర్చడమే అతన్ని తప్పించడానికి కారణంగా తెలుస్తోంది. ఈ మూడు మ్యాచ్‌ల్లో ఓడిన టీమిండియా.. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే సొంతగడ్డపై తొలిసారి క్లీన్ స్వీప్‌కు గురైంది. అపారమైన అనుభవం కలిగిన అశ్విన్.. ఈ మూడు మ్యాచ్‌ల్లో తన స్థాయికి తగ్గట్లు రాణించలేకపోయాడు. న్యూజిలాండ్ స్పిన్నర్లు సత్తా చాటిన వికెట్‌పై పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. అంతేకాకుండా ఆసీస్ గడ్డపై అశ్విన్‌కు మెరుగైన రికార్డ్ లేదు. 18 ఇన్నింగ్స్‌ల్లో అతను 39 వికెట్లు మాత్రమే తీశాడు. ఒక్కసారి కూడా ఐదు వికెట్ల ఘనతను అందుకోలేదు. గతంలో కూడా ఆసీస్ గడ్డపై అశ్విన్‌కు పెద్దగా అవకాశాలు రాలేదు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ ఫైనల్ అనంతరం అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉంది. ఈ ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఆడే చివరి సిరీస్ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ. ఈ సిరీస్‌లో భారత్ గెలిచి.. డబ్ల్యూటీసీ ఫైనల్ చేరినా.. ఆ మ్యాచ్‌లోనూ అశ్విన్‌కు చోటు దక్కుతుందనే గ్యారంటీ లేదు. ఎందుకంటే డబ్ల్యూటీసీ ఫైనల్ ఇంగ్లండ్ వేదికగా జరగనుంది. ఇంగ్లీష్ పిచ్‌లు పేస్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉంటాయి. అక్కడ కూడా అశ్విన్‌కు గొప్ప రికార్డ్ లేదు. ఈ క్రమంలోనే పేస్ పిచ్‌లకు తగ్గట్లు బౌలింగ్ చేసే వాషింగ్టన్ సుందర్‌కు టీమిండియా మేనేజ్‌మెంట్ అధిక ప్రాధాన్యత ఇస్తోంది. లోయరార్డర్‌లో బ్యాటింగ్‌లో కూడా అతను కీలకం



కానున్నాడు. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా పేస్ పిచ్‌లపై వాషింగ్టన్ సుందర్.. జట్టుకు కీలకమవుతాడని అభిప్రాయపడ్డాడు. ఈ క్రమంలోనే అశ్విన్ కెరీర్ ముగిసిందనే చర్చ జోరుగా సాగుతోంది.

# టీ20ల్లో రుతురాజ్ ఊచకోత..

ప్రస్తుతం భారత్‌లో దేశవాళీ టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ జరుగుతోంది. ఈ టోర్నీలో యువ ప్రతిభావంతులతోపాటు పలువురు వెటరన్ ఆటగాళ్లు కూడా ఆడుతున్నారు. సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అద్భుత బ్యాటింగ్‌ను ప్రదర్శించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ %%20 ట్రోఫీలో 4 ఇన్నింగ్స్‌ల వైఫల్యం తర్వాత, రితురాజ్ గైక్వాడ్ సత్తాచాటాడు. 48 బంతుల్లో 202.08 స్ట్రైక్ రేట్‌తో 97 పరుగులు చేశాడు. అతను కేవలం 3 పరుగుల తేడాతో తన సెంచరీని కోల్పోయాడు. రితురాజ్ ఇన్నింగ్స్‌లో 8 సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి. సయ్యద్ ముస్తాక్ అలీ %%20 ట్రోఫీలో రుతురాజ్ గైక్వాడ్ కేవలం 28 బంతుల్లో తన అర్ధ సెంచరీని పూర్తి చేశాడు. మహారాష్ట్ర తరఫున ఓపెనర్‌గా బరిలోకి దిగిన రితురాజ్ 4 సిక్సర్లు, 4 ఫోర్లతో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఈ ఇన్నింగ్స్‌తో తాను ఫామ్‌లోకి వచ్చినట్లు రుతురాజ్ తెలియజేశాడు. అంతకుముందు ఆడిన 4 ఇన్నింగ్స్‌ల్లో రితురాజ్ 1, 19, 4, 2 పరుగులు మాత్రమే చేశాడు. 48 బంతుల్లో 97 పరుగులతో రితురాజ్ ఇన్నింగ్స్‌తో మహారాష్ట్ర 41 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన మహారాష్ట్ర 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 231 పరుగులు చేసింది. 232 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సర్వీసెస్ జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లకు 190 పరుగులు మాత్రమే చేయగలిగింది. రుతురాజ్ గైక్వాడ్ దేశవాళీ క్రికెట్‌లో నిరంతరం అద్భుత ప్రదర్శన చేస్తున్నాడు, అయితే అతనికి టీమ్ ఇండియాలో చోటు దక్కడం లేదు. టీమ్ ఇండియా టీ20 టీమ్‌లో విపరీతమైన పోటీ నెలకొంది. రుతురాజ్ గైక్వాడ్ ముందు అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, శుభమన్ గిల్ వంటి ఆటగాళ్లు రేసులో ఉన్నారు. సయ్యద్ ముస్తాక్ అలీలో అభిషేక్ శర్మ కూడా 28 బంతుల్లో సెంచరీ సాధించాడు. మిగతా వాళ్లలో రాహుల్ త్రిపాఠి(13) విఫలం అయ్యాడు. సిద్ధార్థ్ మాత్రే మెరుపు ఇన్నింగ్స్(19 బంతుల్లో 32) చేశాడు. ధన్‌రాజ్ షిండే(14 బంతుల్లో 32) ధనాధన్ బ్యాటింగ్‌తో ఆఖరి వరకు అజేయంగా నిలిచాడు. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర జట్టు నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 231 పరుగులు చేసింది.



## తాటి చెట్టు పైనుంచి జారిపడిన గీత కార్మికుడు

### తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన హాస్పిటల్ కు తరలింపు..

నడిగూడెం, నవంబర్ 5, ప్రజా జ్యోతి:
మండలంలోని కరివిరాల గ్రామానికి చెందిన బెల్లంకొండ శంకర్



(45) తాటిచెట్టు పైనుంచి జారీ పడిన సంఘటన గురువారం జరిగింది.వృత్తిరీత్యా కల్లు తీయడానికి తాటిచెట్టు ఎక్కుతుండగా మోకు జారి కింద పడడం జరిగింది. చెట్టు పై నుంచి కింద పడిన బెల్లంకొండ శంకర్ ను తోటి గీతా కార్మికులు,రైతులు చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. తీవ్ర గాయాల పాలైన శంకర్ ను సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు.

## విఎన్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేయాలి: సిపిఐ(ఎం)

నార్కట్ పల్లి డిసెంబర్ 5( ప్రజా జ్యోతి):
తెలంగాణ సాయుధ పోరాట యోధులు మల్లు వెంకట్ నర్సింహారెడ్డి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేయాలని సిపిఐఎం మండల కార్యదర్శి చింతపల్లి బయన్న అన్నారు. గురువారం వర్ధంతి సందర్భంగా సిపిఐ(ఎం) ఆఫీసులో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు ఉద్యమంలో అనేక ఆటుపోట్లు ఎదురైన నికరంగా అదరక బెదరక తన ఊపిరి ఉన్నంతవరకు ఎర్రజెండా నాయకత్వంలో అనేక ఉద్యమాలు రూపొందించారని అన్నారు. నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం తరపున గెలిచిన ఎమ్మెల్యేలను ఎంపీలను మీరు నిరంతరం జిల్లా ప్రజల కోసం చట్టసభలో కొట్లాడాలని సలహాలు సూచనలు చేసేవారు ఆయన స్ఫూర్తితో కార్మికులు కర్షకులు యు-ువత విద్యార్థి నడుంబిగించి ఉద్యమాలు చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కార్యదర్శి చెరుకు పెద్దులు, మండల కమిటీ సభ్యులు కల్లూరి యాదగిరి, కొప్పు శ్రవణ్,కుమ్మరి శంకర్, దండు రవి,బుల్లెదు, సైదులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన శారాజిపేట విద్యార్థులు

ఆలేరు, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి):
టీవల ఆలేరులో జరిగిన 68వ పాఠశాల క్రీడా పోటీలలో




అండర్ 14 విభాగంలో ఆలేరు మండలం శారాజిపేట జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 9వ తరగతి చదువుతున్న ఆలకుంట్ల వైష్ణవి, మొరిగాడి తీర్థ శ్రీ, 8వ తరగతికి చెందిన చెరుకూరి మహేందర్, గౌతమ్ సోలంకి నల్లగొండ జిల్లా జట్టు అండర్ 14 విభాగంలో ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి జ్యోతిరాజు, ఫిజికల్ డైరెక్టర్ గడసంతల మధుసూదన్ తెలిపారు. ఈ నెలలో రాష్ట్రస్థాయి-ంలో వనపర్తి లో జరిగే రాష్ట్ర పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు. గురువారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పిల్లలను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వరరావు, సంజీవరెడ్డి, పసిరుద్దీన్, కృపాకర్, కాంతారావు, శ్రీనివాస్, సంగీత, దయాకర్, రామచందర్, దివాకర్, ఎలేంద్ర తదితరులు ఉన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు సూచనలు

ఆలేరు, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి): ఆయిల్ ఫామ్ సాగులో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై ఆలేరు మండల ఉద్యాన శాఖ అధికారిని కే స్రవంతి రైతులకు సూచనలు అందజేశారు. గురువారం ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామం ఆయిల్ ఫామ్ తోటను సాగు చేస్తున్న చిట్టోజు జానకి వ్యవసాయ క్షేత్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ తోటలపై రైతులకు అవగాహన



కల్పిస్తూ ఆసక్తి గల రైతులు ఆయిల్ ఫామ్ తోటను సాగు చేస్తే కలిగే ప్రయోజనాల గురించి, ప్రభుత్వ అందజేస్తున్న రాయితీల కొరకు వివరాలు స్థానిక వ్యవసాయ, ఉద్యాన శాఖ, ఆయిల్ ఫేడ్ అధికారులను కలిసి దరఖాస్తులు అందజేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ అధికారి ఎం కమలాకర్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంటను ప్రస్తుతం వాణిజ్య పంటగా సాగు చేస్తున్నారని, ప్రస్తుత గెల తన్నుకు రూ.20,413 చేరుకుందని, సావు చేస్తున్న రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ ఈ పంట సాగుకు ముందుకు వస్తున్నారని దీనిని సద్వియోగం చేసుకోవాలని అన్నారు. పంట వేసిన నాలుగవ సంవత్సరం నుంచి పంట చేతికి వస్తుందని, పంట సాగులో మొదటి నాలుగు సంవత్సరాలు అంతర పంటగా పెసర, పత్తి, మిర్చి, బొప్పాయి, వేరుశెనగ పంటలను సాగుచేసుకొని రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని అన్నారు. ఈ పంట సాగుతో రైతుకు ఎకరాకు రూ1.5 నుండి రెండు లక్షల వరకు ఆదాయం వస్తుందని, ఈ పంట సాగు చేయడం వలన ఎంతో లాభమని సాగులో సమస్య, కోతుల బెడద, ప్రకృతి వైపరీత్యాల సమస్యలు తల ఎత్తవని, దళారి వ్యవస్థ కూడా ఉండదని అన్నారు. ఎకరాకు 57 మొక్కలు చొప్పున రాయితీపై 20 రూపాయలకే రైతుకు అందజేస్తున్నట్లు తెలిపారు. రాయితీపై డ్రిప్పు పైపులను అందజేస్తున్నట్లు, ఎస్సీ, ఎస్టీలకు 100%, బీసీలకు 90, ఓసీలకు 80 శాతం రాయితీతో డ్రిప్పు పైపులు సరఫరా చేయబడునని, తోట నిర్వహణ, యాజమాన్య ఖర్చుల కొరకు, అంతర పంటల సావు కొరకు ప్రభుత్వం నుండి రైతుకు నాలుగు సంవత్సరాల వరకు ఎకరానికి సంవత్సరం రూ.4,200 రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా బట్టే సంతోష్

రామన్నపేట,డిసెంబర్ 5(ప్రజా జ్యోతి)హో
ఇటీవల జరిగిన మండల యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మండల కేంద్రానికి చెందిన బట్టే సంతోష్ కుమార్ 854 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ ఎన్నికలో



మండలానికి చెందిన ఆరుగురు యువ నాయకులు పోటీ పడగా వారిపై అత్యధిక మెజార్టీతో ఏకపక్షంగా గెలుపొందారు. నా విజయానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంకు, మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డికి, జిల్లా నాయకులు గంగుల వెంకటరాజి రెడ్డికి నన్ను ఆదరించి అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించిన మండల యువ నాయకులకు, కాంగ్రెస్ కార్యకర్తలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఫిజిక్స్ టీచర్ ఉద్యోగానికి దరఖాస్తుల అహ్వానం

నిడమనూరు, డిసెంబర్ 05(ప్రజాజ్యోతి): నిడమనూరు మండలంలోని తెలంగాణ గురుకుల పాఠశాలలో 5నుంచి 10వ తరగతి వరకు బాలికలకు బోదించుటకు ఖాళీగా ఉన్న ఫిజిక్స్(పీజీటి) ఉద్యోగానికి అర్హులైన మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఉషారాణి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ బీఈడి అర్హత కలిగి ఉండి ఆంగ్లమధ్యంలో బోదించాల్సి ఉంటుందన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాఠశాల సమయంలో దరఖాస్తు సమర్పించి డెమోలో పాల్గొనాలని తెలిపారు. పూర్తి వివరాలకు 7995010668 నెంబర్ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## టీడీపీ గెలుపే లక్ష్యం గా పనిచేయాలి

**- తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు**

**- మునుగోడు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి బడుగు లక్ష్మయ్య**

చౌటుప్పల్ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యం కార్యకర్తలు





పనిచేయాలని మునుగోడు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి బడుగు లక్ష్మయ్య పిలుపునిచ్చారు. గురువారం చౌటుప్పల్ బస్సు స్టాండ్ అవరణంలోని స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, టీడీపీ 2024-2026 సంవత్సర సభ్యత్వ నమోదు కార్యక్రమంను బడుగు లక్ష్మయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం టీడీపీ హయాంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమలు కనిపిస్తున్నాయన్నారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలలో 65 లక్షల టీడీపీ సభ్యత్వ నమోదు జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో నల్ల పర్వతాలు యాదవ్, మారగోని అశోక్ గౌడ్ వర్కాల వెంకటేశం గౌడ్, పాశం రఘుపతి, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, తడిక కోటేష్, గోగినేని కృష్ణ తేజ, ముత్యాల పాపిరెడ్డి, గుమ్మడి అంజిరెడ్డి, తూర్పునూరు శీను, చెరుకు అశోక్, బోదుల గణేష్, గుర్రం నరసింహా, అంతటి కృష్ణయ్య, బండారు నరసింహ, సంజయ్ తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్య ఉపకేంద్రం, హైస్కూల్ ఆకస్మిక తనిఖీ

-విద్యార్థులకు కల్తీ ఆహారం అందించకూడదు..

-నాంపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ ఇస్రాత్ హున్నిస్సా

నాంపల్లి,డిసెంబర్,05(ప్రజా జ్యోతి): విద్యార్థులకు ఎటువంటి కల్తీ ఆహారం అందించకూడదని, వంటశాలలు పరిశుభ్రంగా ఉంచాలని నాంపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ ఇస్రాత్ హున్నిస్సా పేర్కొన్నారు. గురువారం మండలంలోని ముష్టిపల్లిలోని ఆరోగ్య ఉపకేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ




చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల వంటశాలలు పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో పాఠశాలలోని విద్యార్థులకు ఎటువంటి కల్తీ ఆహారం అందించకూడదని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వైద్య సలహాలు అందించారు. అదేవిధంగా సోమవారం ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఏక నాథం, ఎమ్మెల్ హెచ్ పి తస్లీమా, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి- మండల అధ్యక్షుడు వజ్జ మల్లయ్య

నిడమనూరు, డిసెంబర్ 05(ప్రజాజ్యోతి): సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి వెంటనేనెరవేర్చాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు వజ్జ మల్లయ్య కోరారు. గురువారం సమగ్ర శిక్ష ఉద్యోగులు నిడమనూరు మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ముందు



నిరసన వ్యక్తం చేసి ఎంఈఓ లావురి వెంకన్న నాయక్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేసి, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న పట్టించుకోవడం లేదని నిరసనగా మూడు రోజులు మండల కేంద్రంలో నిరసనలు తెలిపి. ఈ నెల 10 నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీను, శంకర్, గంగరాజు, ఆంజనేయులు, వసంత, రాములు, వెంకటేశ్వర్లు, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## పాల సంఘం నూతన కమిటీ ఎన్నిక

ఆత్మకూర్ ఎం డిసెంబర్ 5,(ప్రజా జ్యోతి)

ఆత్మకూరు మండల కేంద్రంలోని పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఆత్మకూర్ నూతన కార్యవర్గమును ఎన్నుకోవడం జరిగింది. పాల సంఘం నూతన చైర్మన్ గా నరాల బుచ్చిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు డైరెక్టర్లుగా నాతిరాజు బూడిది మల్లయ్య కోల రాములు యాస వెంకట్ రెడ్డి బాసాని రాములు, పంజాల కృష్ణమూర్తి పోలెపాక నరసింహ రంగ శ్రీను పంజాల వెంకన్న ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల సంఘం మాజీ చైర్మన్ మాజీ సర్పంచ్ జన్నాయి కోడె నగేష్ సభ్యులు కందారపు వీరస్వామి ఎలగందుల చంద్రయ్య పోతుగంటి ఉప్పలయ్య పాల సంఘం సెక్రెటరీ పంజాల నర్సయ్య మరియు సిబ్బంది గుర్రాల శ్రీను రంగ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు ఉచిత ప్రయాణం నిరాటకంగా కొనసాగుతుంది

### ఉమ్మడి నల్గొండ జిల్లాలో 332.54 కోట్ల మంది మహిళలు బస్సులో ప్రయాణించారు

### 14548.46 కోట్లను ఆదా చేశారు

### నల్గొండ జిల్లాకు త్వరలో 75 ఎలక్ట్రికల్ బస్ లు

### మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం నిరాటంకంగా కొనసాగుతుందని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 114.34 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాన్ని ఉపయోగించుకొని 3856.40 కోట్ల రూపాయలు ఆదా చేశారని,



అదేవిధంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో 332.54 కోట్ల మంది మహిళలు ప్రయాణించి 14548.46 కోట్ల రూపాయలు ఆదా చేశారని పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం అమల్లోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ నల్గొండ ఆధ్వర్యంలో రిజినల్ మేనేజర్ కె. జాని రెడ్డి సమక్షంలో రీజియన్ పరిధిలోని నల్గొండ బస్టాండ్ నందు గురువారం ఏర్పాటు చేసిన ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఏడాది కాలంలో 1389 కొత్త బస్సులు తీసుకురావడం జరిగిందని అన్నారు. మహాలక్ష్మి పథకం కోసం 822 నూతన బస్సులను ప్రభుత్వం తీసుకొచ్చిందని,అందులో నల్గొండ రీజియన్ కు 96 కొత్త బస్ లు కేటాయించడం, బస్ ఆన్ కాంట్రాక్టు విహార, వివాహ శుభకార్యలయ కు అద్దె బస్సు లపై దరలు తగ్గించడం జరిగిందనీ అన్నారు. నల్గొండ జిల్లాకు 75 ఎలక్ట్రికల్ బస్ లు త్వరలో కేటాయించడం జరుగుతుందని, అన్ని బస్ లలో జీపీఎస్ అనుసంధానం చేశామని, బస్ ఎక్కడ వుందో తెలుసుకొనే సదుపాయం కూడా అందుబాటులో ఉందని తెలిపారు. అన్ని బస్ స్టేషన్ లో ఉచిత టాయిలెట్ల సదుపాయం, మహిళల కోసం టాయిలెట్ బాక్సులు, అదనంగా కుర్చీలు, ఫ్యాన్లు, వాటర్ కూలర్స్




ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిసి కి ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ఆర్థికంగా ముందుకు తీసుకుపోతుందని పేర్కొన్నారు.

చాలా సంతోషంగా ఉంది...

ఈ సందర్భంగా పలువురు ప్రయాణికులు మాట్లాడుతూ మహిళలకు ఉచిత ప్రయాణం తీసుకురావడం చాలా సంతోషంగా ఉందని, దీని ద్వారా కొంత డబ్బును ఆదాచేసుకోగలుగుతున్నామని అన్నారు. మహాలక్ష్మి పథకం పేరుతో ఉచిత బస్సు ప్రయాణాన్ని తీసుకొచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్యం (ఎం) శివశంకర్, రీజినల్ పిఓఎ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ మేనేజర్(పి) వి.శ్యామలాదేవి, నల్గొండ డిపో మేనేజర్ శ్రీనాథ్, అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్, ఎం.ప్రభాకర్(ఎల్ఓ), విజిలెన్స్, ఆర్టీసీ సిబ్బంది, నల్గొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, ఆర్టిసి ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

ఆలేరు, డిసెంబర్ 05(ప్రజాజ్యోతి): ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య ఆదేశానుసారం ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులు బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ ఆలేరు దుర్గమ్మ గుడి నుండి ప్రారంభించి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి




పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం వరకు వెళ్లి తిరిగి దుర్గమ్మ గుడి వరకు బైక్ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి కూరేళ్ల రమేష్ మాదిగ, జిల్లా అధ్యక్షుడు భూషి మహేష్ ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లోనే వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వర్గీకరణ తక్షణమే చేయాలని అన్నారు. మాదిగ, మాదిగ ఉపకులాల వెనకబాటుతనంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన వర్గీకరణకు మద్దతు తెలుపాలన్నారు. అదే విధంగా ఇందిరమ్మ ఇండ్లలో మాదిగ, మాదిగ ఉపకులాలకు జనాభా దామాషా ప్రకారం ఇండ్ల పంపిణీ చేయాలన్నారు. అసైన్డ్ భూమిని రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇవ్వాలని, అనాదిగా వస్తున్న జీవన ఆధారం మాదిగల డప్పు, చెప్పు వృత్తిదారులను గుర్తించి నాలుగువేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. బైక్ ర్యాలీ ఆలేరుకు చేరుకున్న సందర్భంగా బైక్ ర్యాలీకి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగి స్వామి, యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసగల్ల రమేష్, మండల అధ్యక్షుడు బైరపాక సురేష్ ర్యాలీకి స్వాగతం పలుకగా, కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి బొట్ల శ్రీనివాస్, రామచర్ల సిద్ధులు, కంతి బాలరాజు,



ముద్దెపాక కృష్ణ, మురళి, రత్నాకర్, శేఖర్, అనీల్, చిరంజీవి, శ్రీకాంత్, రమేష్, కుమార్, లాజర్, కేశవులు పాల్గొని బైక్ ర్యాలీని పటేల్ గూడెం, శ్రీనివాసపురం, గుండ్లగూడెం, సాయిగూడెం, మంథనపల్లి తదితర గ్రామాల గుండా ర్యాలీ నిర్వహించారు.

## సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడిగా నాంపల్లి చంద్రమౌళి రెండోసారి ఎన్నిక



నాంపల్లి,డిసెంబర్,05(ప్రజా జ్యోతి): నల్గొండ జిల్లా 21వ మహాసభల్లో రెండవసారి జిల్లా కమిటీ సభ్యులుగా నాంపల్లి చంద్రమౌళి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల పార్టీ సంతోషం వ్యక్తం చేస్తూ ప్రజా ఉద్యమాలలో ప్రజా పోరాటాలలో నిరంతరం కార్మికులు, కష్టజీవులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతున్న చంద్రమౌళి ఎన్నిక పట్ల సీపీఎం పార్టీ సంతోష్ వ్యక్తం చేసింది. చంద్రమౌళి మాట్లాడుతూ నాంపల్లి మండలంలో ఉన్న సమస్యలపై భూ పోరాటం ఇంటి స్థలాల కోసం ప్రాజెక్టుల సాధనకై కనీస వేతనాల అమలుకై పోరాటాలు బాధ్యతగా కొనసాగిస్తానని పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడుతానని ఆయన తెలిపారు. నేటి యువతరం మంచి భావాల వైపు నడవాలని కమ్యూనిస్టు పార్టీలోని ఆదర్శాలు చూసి రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, ముఖేష్, నాంపల్లి రమణ, వెంకటయ్య ఉన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

హాలియా,డిసెంబర్5(ప్రజా జ్యోతి) : మండలంలోని ఎస్సీ,ఎస్టి, కస్తూరిబా,బీసీ,గురుకుల హాస్టళ్ల విద్యార్థులకు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి సొంత ఖర్చులతో సమకూర్చిన దుప్పట్లను గురువారం హాలియా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,జిల్లా



యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్ తో కలిసి ఆయా హాస్టల్స్ కు వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టళ్ల విద్యార్థులు చలి తీవ్రతకు ఇబ్బందులు పడవద్దనే సదుద్దేశంతో ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి సొంత ఖర్చులతో దుప్పట్లు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్,పిల్లి ఆంజనేయులు,తక్కెళ్ళపల్లి సైదులు,ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాండు నాయక్,మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్మటి వెంకటరెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్ల మట్టారెడ్డి, వర్కాల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హిందీ జూనియర్ లెక్చరర్ గా ఎంపికైన ఎస్కే ఫాతిమా

నాంపల్లి,డిసెంబర్,05(ప్రజా జ్యోతి): మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పసునూరు నందు స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఎస్కే ఫాతిమా టీజీపీఎస్సీలో హిందీ జూనియర్ లెక్చరర్ గా ఎంపికైన సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ నాంపల్లి మండల పక్షాన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎస్కే ఫాతిమా గత 12 సంవత్సరాలుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముష్టిపల్లి నందు ప్రస్తుతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పసునూరు నందు విధులు నిర్వహిస్తున్నారు. ఆమె ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దాలని టీఎస్ యుటిఎఫ్ నాంపల్లి మండల శాఖ ఆకాంక్షిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జింకల సత్యనారాయణ అధ్యక్షులు, కస్బ రాజు వెంకన్న ప్రధాన కార్యదర్శి, టీఎస్ యుటిఎఫ్ నాంపల్లి మండల శాఖ తదితరులు పాల్గొన్నారు.



# వీఎన్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తాం

### కేంద్రం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలు

### రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలు కోసం పోరాటాలు

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వీరారెడ్డి

నల్లగొండ, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి)

తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ మల్లు వెంకట్ నరసింహ రెడ్డి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు.

గురువారం తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ మల్లు వెంకట నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించారని కొనియాడారు. ఉద్యమంలో అనేక ఆటుపోట్లు ఎదురైనా నికరంగా మరణించేంతవరకు ఎర్రజెండా నాయకత్వంలో అనేక ఉద్యమాలు రూపొందించారని అన్నారు. నాయకత్వ తయారీలో, కార్యకర్తల యోగక్షేమాలు చూడడంతో పాటు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం నడికుడ రైల్వే జంక్షన్, ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు నిర్మాణం కోసం సిపిఎం ద్వారా ఎంపి, ఎమ్మెల్యేలు గెలిచిన వారి చేత పార్లమెంట్ లో, అసెంబ్లీలో ఒత్తిడి చేయించి సాధించేందుకు కృషి చేశారని కొనియాడారు. వారి స్ఫూర్తితో నేడు కేంద్రం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలు కోసం పోరాటాల రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం, సయ్యద్ హాశం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్, ఎండి.




సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, కొండ అనురాధ, నల్లగొండ పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, నల్లగొండ తిప్పర్తి మండల కార్యదర్శులు నలపరాజు సైదులు, మన్యం బిక్షం, ఊట్కూరి నారాయణరెడ్డి , తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, బాణాల పరిపూర్ణ చారి, కోట్ల అశోక్ రెడ్డి, గుండాల నరేష్, మారగోని నగేష్, కందుల అశోక్, పోలే సత్యనారాయణ బొల్లు రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన భూములు భవిష్యత్ తరాలకు అందిద్దాం

### – రసాయన ఎరువులు వాడకం తగ్గించి, సేంద్రీయ సాగుపై దృష్టి పెట్టాలి

### – ఎ డి ఎలు పోరెడ్డి నాగమణి, దేవ్ సింగ్

మిర్యాలగూడ, డిసెంబర్ 05,( ప్రజాజ్యోతి ): భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన, సారవంతమైన భూములను అందజేసేందుకు రసాయన ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రీయ సాగుపై అందరూ దృష్టి పెట్టాలని




ఏడీఏ లు పోరెడ్డి నాగమణి, దేవుసింగ్ అన్నారు. ప్రపంచ మృత్తిక (నేల )దినోత్సవం సందర్భంగా గురువారం మిర్యాలగూడ మండలంలోని రైతు వేదికలలో రైతు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేలలోని సేంద్రీయ కర్బన పదార్థాలను విచ్ఛిన్నం కాకుండా రైతులుసుస్థిర వ్యవసాయం చేయాలని, సేంద్రీయ ఎరువులు వాడాలని కోరారు. దుక్కులు నేలవాలకు అడ్డంగా చేసుకోవాలని, పచ్చి రొట్ట ఎరువులు క్రమం తప్పకుండా వేసుకోవాలని సూచించారు. ఒక్క అంగుళం నేల ఏర్పడటానికి దశాబ్దకాలం సమయం పడుతుందని, ఆ నేలలోని సారవంతాన్ని కాపాడుకునేందుకు రసాయన ఎరువుల వాడకం తగ్గించుకోవాలని తెలిపారు.. మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షా కేంద్రంలో పరీక్షించిన తర్వాత



అధికారుల సలహా మేరకు మాత్రమే తగినన్ని ఎరువులు వాడుకోవాలని అన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన భూములను అందించే వీలుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్, ఎస్ టి ఎల్ ఓ అర్చన, ఏఈవోలు రమేష్, షఫీ, అఫ్రీన్, గోపి, రమ్య, కిసాన్ కాంగ్రెస్ సెల్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, రైతులు మోహన్ రెడ్డి, రాఘవరెడ్డి, వెంకన్న,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# టి ఎస్ యు టి ఎఫ్ మహాసభలో పోస్టర్ ఆవిష్కరణ

ఆలేరు, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి):

పెండింగ్లో ఉన్న బిల్లులను విడుదల చేసి, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని బీబీనగర్ లోని కె ఎస్ ఎన్ ఆర్ లో జరిగే భువనగిరి జిల్లా టీఎస్ యుటిఎఫ్ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ ఆ సంఘం నాయకులు గురువారం ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, పరమేశ్వర రావు, కుమారస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, నరేంద్ర స్వామి, వెంకటేష్, రేష్మ, రాధిక, లక్ష్మణ్, సి ఆర్ పి తిరుపతి, దయాకర్, రవీంద్ర చారి, టీఎస్ యుటిఎఫ్ ఆలేరు సీనియర్ నాయకుడు బొమ్మకంటి బాలరాజు తదితరులు ఉన్నారు.



## గృహహింసపై అవగాహన కార్యక్రమం

### ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ రవికిరణ్ రెడ్డి...

భువనగిరి,డిసెంబర్ 6(ప్రజాజ్యోతి): సెంటర్ ఫర్ డెవలప్మెంట్ అండ్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ ఫ్యామిలీ,కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో గృహ హింసపై సెమినార్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి ఎసిపి రవి కిరణ్ రెడ్డి హాజరై,మాట్లాడారు. సమాజంలో



మహిళలపై జరుగుతున్న దాడులు, వాటిని ఎలా నివారించాలి అనే విషయాలను సెమినార్ లో వివరించారు.మహిళా పోలీస్ స్టేషన్ సిఐ అర్జునయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల లీడర్ దొనకొండ వనిత,భువనగిరి సి డి ఈ డబ్ల్యూ కౌన్సిలర్ ఎన్ సరిత, ఆర్ స్వర్ణలత,లక్ష్మీ ప్రసన్న మహిళ పోలీస్ స్టేషన్ ఎస్ఐ అండాలు,పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ లక్ష్మీనారాయణ, మహిళా పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ బత్తిని రాములు గౌడ్ నుస్రత్ అలీ మహిళా హెడ్ కానిస్టేబుల్ వేదవతి హెడ్ కానిస్టేబుల్ రమేష్ శ్రీనివాస చార్యులు మహిళ పోలీసు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మామ్నూరు విమానశ్రయానికి సేవాలాల్ మహారాజ్ పేరు పెట్టాలి

### - రాష్ట్ర వ్యవస్థపాక అధ్యక్షులు రవి నాయక్ డిమాండ్

మిర్యాలగూడ, డిసెంబర్ 05,( ప్రజాజ్యోతి ): కేంద్ర రాష్ట్ర ప్రభత్వాలు ప్రతిష్టా త్మకంగా ఏర్పాటు చేయునున్న మామ్నూరు (వరంగల్ ) విమానాశ్రయానికి లంబాడీల ఆరాధ్య దైవం అయిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ పేరును పెట్టాలని, ఈ మేరకు నిర్ణయిస్తూ తెలంగాణ అసెంబ్లీ, సీతకాల సమావేశంలో తీర్మాణం చేయాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ధీరావత్



రవినాయక్ డిమాండ్ చేశారు. మామ్మూరు (వరంగల్)లో విమానాశ్రయం ఏర్పాటు చేయడానికి అవసరమైన భూమి సేకరించడానికి మరియు డిటైల్ ప్రాజెకు రిపోర్ట్సు (డీపీర్ ) తయారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం 253 ఎకరాలు భూమి గుర్తించి,205 కోట్ల రుపాయల నిధులు విడుదల చేసిందని,ఈ నేపథ్యంలో లంబాడీలు అత్యధికంగా వుండే వరంగల్ జిల్లా లో ఏర్పాటు చేయనున్న విమానశ్రయనికి సేవాలాల్ మహారాజ్ పేరు పెట్టడం ద్వారా దేశవ్యాప్తంగా వున్న 14 కోట్ల మంది లంబాడిల ఆత్మ గౌరవం గుర్తించే విధంగా తెలగాణ అసెంబ్లీ తీర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.

## నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన మహమ్మద్ అజీమ్ భాయ్ కి ఘన సన్మానం

కోదాడ టౌన్ ,డిసెంబర్ 5 ( ప్రజా జ్యోతి): నిన్న వెలువడిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలలో కోదాడ



నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మహమ్మద్ అజీమ్ భాయ్ 2,800 ఓట్ల మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా టిపిసిసి డెలిగేటి లీడర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆధ్వర్యంలో అబ్దుల్ అజీమ్ బాయ్ ని ఘనంగా సన్మానించారు.

అనంతరం లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ, గెలుపొందిన అజీమ్ కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, భారీ నీ టిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో, పార్టీ కొరకు హార్నిశలు కృషి చేయాలని సూచించారు. అనంతరం అజీమ్ మాట్లాడుతూ, ఆన్లైన్



లో ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించిన యువతీ,యువకులకు ప్రత్యేకమైనటువంటి అభినందనలు తెలియజేస్తూ, తను కోదాడ నియోజకవర్గానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని యువజన కాంగ్రెస్ యువ నాయకునిగా కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సు కొరకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు .ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కొమరగిరి రంగారావు,బాజాన్, మునీర్, ఇమ్రాన్, సూరజ్, షరీఫ్ బాబా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన మెడికల్ కళాశాల వద్ద కెసిఆర్ చిత్ర పటానికి బిఆర్ఎస్ నాయకుల పాలాభిషేకం

### అడ్డుకున్న పోలీసులు, నాయకుల అరెస్ట్, దూర ప్రాంత పోలీస్ స్టేషన్ కు తరలింపు

### అరెస్టులను ఖండించిన నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల

### ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదని హెచ్చరిక

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: నల్గొండలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న నూతన మెడికల్ కళాశాల భవనం వద్ద కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడానికి





ప్రయత్నించిన బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. అనంతరం వారిని వివిధ ప్రాంతాలలోని స్టేషన్లకు తరలించారు. ఈ అరెస్టులను నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదేం ప్రజాస్వామ్యమో అర్థం కావటం లేదని, తమ నాయకునికి కృతజ్ఞతలు చెప్పుకునే హక్కు కూడా లేదని ప్రశ్నించారు.

పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తున్నారని ఆరోపించారు. అరెస్టు చేసిన టిఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శనివారం ప్రారంభం కాబోతున్న మెడికల్ కళాశాల కెసిఆర్ ప్రభుత్వ హయాంలో నాటి జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, తన కృషితో 125 కోట్ల రూపాయలతో పూర్తి చేశామని అన్నారు. దానికి కృతజ్ఞతగా నేడు బిఆర్ఎస్ పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్ ఆధ్వర్యంలో పలువురు బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి వారికి కృతజ్ఞతలు తెలియడానికి మెడికల్ కళాశాల వద్దకు చేరుకోగా పోలీసులు వారిని అడ్డగించి అక్రమంగా అరెస్టు చేసి దూర ప్రాంత పోలీస్ స్టేషన్ లకు వారిని తరలిస్తున్నారని ఆవేదన చెందారు. 1300 కోట్లతో నల్లగొండ అభివృద్ధికి నిదులు కేటాయించి, అందులో అనేక పనులు పూర్తి చేసిన వాటిలో మెడికల్ కళాశాల కూడా ప్రధానమైనదని తెలిపారు. గతంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎన్నోసార్లు వాగ్దానం చేసి మెడికల్ కళాశాల తెప్పించలేదని విమర్శించారు. తమ హయాంలో మెడికల్ కళాశాల మంజూరు చేయించి 125 కోట్ల తో నిర్మాణం కూడా పూర్తి చేశామని పేర్కొన్నారు.అందుకు కృతజ్ఞతగా మెడికల్ కళాశాల వద్ద



కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని తమ స్థానిక నాయకులు నిర్ణయించారని, ఇందులో నేరమేముందో అర్థం కావట్లేదని అన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తున్నారని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదని హెచ్చరించారు. తమ నాయకులు గొడవ చేయటానికి అల్లరి చేయటానికి అక్కడికి వెళ్లలేదని కేవలం కేసీఆర్ చిత్రపటానికి రోడ్డు మీదనే పాలాభిషేకం నిర్వహించాలని నిర్ణయించుకున్నారని, దానిని కూడా పోలీసుల అడ్డుకోవడం విచిత్రమని అన్నారు.నీకు చేతనైతే నేను చేసిన దానికంటే ఎక్కువగా నల్లగొండను అభివృద్ధి చేసి చూపించాలని సవాలు విసిరారు. అంతే కానీ ఇలాంటి చిల్లర రాజకీయాలు తగవని అన్నారు.కాగా అరెస్ట్ అయిన వారిలో పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, కౌన్సిలర్ మారగోని గణేష్, మెరుగు గోపి,దండేపల్లి సత్తయ్య, కంకణాల వెంకటరెడ్డి దొడ్డి రమేష్,మాతంగి అమర్, వజ్జె శ్రీనివాస్ యాదవ్ , దేప రాం రెడ్డి, రఫీ, గణేష్, పరమేష్ నాయక్ లతోపాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులను ఉన్నారు.

## మాలాదారులకు మాజీ ఎమ్మెల్యే భగత్ అన్నదానం

హాలియా,డిసెంబర్5(ప్రజా జ్యోతి) : వివిధ మాలదారులకు మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.హాలియా పట్టణంలోని సీతారామ చంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో అఖిలభారత అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం గురువారం మాల ధరించిన అయ్యప్ప,ఆంజనేయ, శివ స్వాములకు అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భగత్ సతీమణి నోముల భవాని



మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీవెనలతో సాగర్ నియోజకవర్గ ప్రజలంతా క్షేమంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.మాలాదారుల అన్నదాన కార్యక్రమం అనంతరం అయ్యప్ప స్వామి మాల ధారణ ఇరుముడి ధరించి ఆయన శబరిమలై యాత్రకు బయలు దేరి వెళ్లారు.

## అభివృద్ధికి కేటాయించిన నిధులు దారి మళ్ళించొద్దు

**నియోజకవర్గ అభివృద్ధికి అదనంగా నిధులు కేటాయించాలి**
**అభివృద్ధికి తోడ్పడాలి**
**ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాసిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల**

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: నల్లగొండ నియోజకవర్గం అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను దారి మళ్ళించొద్దని, అభివృద్ధికి కావాల్సిన మరిన్ని నిధులను అదనంగా కేటాయించి అభివృద్ధికి తోడ్పడాలని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురువారం బహిరంగ లేఖ రాశారు. నల్లగొండ పట్టణంలో పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలకు హాజరవుతున్న ముఖ్యమంత్రి కి స్వాగతం పలుకుతూ అభివృద్ధికి సహకారం అందించాలని లేఖలో పేర్కొన్నారు. గత 20 సంవత్సరాలుగా వెనుకబడిన నల్లగొండ నియోజకవర్గాన్ని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో పలు అభివృద్ధి పనులు చేశామని పేర్కొన్నారు. ఉదయ సముద్ర సుందరీ కరణ, పానగల్ లోని ఛాయా సోమేశ్వరలయం, పచ్చల సోమేశ్వర వెంకటేశ్వర ఆలయాల అభివృద్ధి, ఐటీ హబ్ నుండి 30 ఫీట్ల రోడ్డు నిర్మాణం, వల్లభరావు చెరువు, మినీ ట్యాంక్ బండ్ తదితర పనులు గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం వీటి నిధులు వేరే పనులకు మళ్ళించినట్టుగా తెలుస్తుందని, ఇవి నల్లగొండ ప్రజలకు ఎంతో ఉపయోగపడే పనులు, వాటిని కొనసాగించాలని కోరారు. ప్రారంభించే మెడికల్ కళాశాలకు అనుబంధంగా ప్రభుత్వ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చుటకు 250 కోట్ల రూపాయలు తక్షణమే ప్రకటించాలని కోరారు. ఉదయ సముద్రం ద్వారా కాల్వ చివరి భూములకు నీరు సరిపడా రావడం లేదు. తుంపర సేద్యం కొరకు డిజైన్ చేయబడిన కాలువలు కావున గ్రామ చెరువులకు నీరు అందించలేకపోతున్నవి. కొత్తగా బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ప్రారంభించబడుతున్నందున నీరు ఇవ్వవలసి ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా ఏఎంఆర్పి కాలువను పుట్టంగడి నుండి 4000 క్యూసెక్కుల నీరు వచ్చే విధంగా వెడల్పు చేసేందుకు లైనింగ్ కోసం 1500 కోట్లు కేటాయించాలని, బ్రాహ్మణవెల్లెముల ప్రాజెక్టు నుండి గ్రామాలకు నీరు అందించే కాలువలకు 500 కోట్లు, నల్లగొండ పట్టణ కొత్త మాస్టర్ ప్లాన్ ను వెంటనే ఆమోదించి, పట్టణ సమగ్రాభివృద్ధి కొరకు 250 కోట్లు, నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి మరో 100 కోట్ల రూపాయల నిధులు ప్రకటించాలని కోరారు. అదేవిధంగా నల్లగొండ పర్యటనలో స్వయంగా కలిసి, తమకు లేఖను అందించుటకు అవకాశం కల్పించాలని కోరారు.

## భీమ్లా తండాలో వ్యక్తిని హత్య చేసిన దుండగులు

మఠంపల్లి డిసెంబర్ 5 ప్రజా జ్యోతి
మఠంపల్లి మండలం భీమ్లా తండా కు చెందిన పానుగోతు పాచు అనే యువకుడిని గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేయడం జరిగింది. స్థానికులు



తెలిపిన వివరాల ప్రకారం గురువారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో మండలంలోని సుల్తాన్పురం తండా సమీపంలో పానుగోతు పాచు అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు చంపి రోడ్డు పక్కన పడేసారని తెలిపారు. విషయం



తెలుసుకున్న హుజూర్నగర్ సిఐ చరమందరాజు, సంఘటన స్థలానికి చేరుకుని అక్కడే ఉన్న పాచు కుటుంబ సభ్యులను హత్యకు గల కారణాలు అడగగా గతంలో నుండి మా గ్రామానికి చెందిన వేరే వాళ్ళతో పొలం పంచాయతీ నడుస్తుంది. రెండు సంవత్సరాల క్రితం గ్రామంలో గొడవలు పడ్డాం. గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ చేసుకున్నాం. నెల రోజుల క్రితం కూడా పొలం గెట్టు విషయంలో కూడా గొడవలు పడడం జరిగింది. వాళ్లే మా పాచు ని చంపారని, మాకు అనుమానంగా ఉంది. ఈ విషయంపై మీరు వారిపై చర్యలు తీసుకోవాలని పాచు కుటుంబ సభ్యులు సిఐ చరమందరాజు ను కోరడం జరిగింది. జరిగిన సంఘటనపై మఠంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం పాచు మృతదేహాన్ని హుజూర్నగర్ ఏరియా హాస్పిటల్ కి తరలించడం జరిగింది. మృతునికి భార్య, ఇద్దరూ ఆడపిల్లలు ఉన్నారు. చిన్న వయసులోనే భర్తను కోల్పోవడంతో భార్య భర్త పాచు మృతదేహం పై పడి ఏడుస్తున్న తీరు అక్కడ ఉన్న గ్రామ-స్తులను సైతం కంటతడి పెట్టించింది. పాచు మృతితో భీమ్లా తండ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో టిఎంఎఫ్ 2024 గణిత ప్రతిభ పరీక్ష

ఆలేరు, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి): ప్రతిభాపాటవ పరీక్షలు విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితీస్తాయని ఆలేరు మండల విద్యాధికారిని లక్ష్మీ




అన్నారు. గురువారం ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తెలంగాణ గణిత పురం ఆధ్వర్యంలో గణిత ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారిని లక్ష్మీ మాట్లాడుతూ ప్రతిభాపాటవ పరీక్షల వల్ల విద్యార్థుల ఆలోచన ధోరణి మారుతుందని, పోటీ తత్వంతో నైపుణ్యత పెరుగుతుందని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల మాట్లాడుతూ ప్రతిభా పరీక్షల వల్ల విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి వస్తుందని, ఇలాంటి పోటీ పరీక్షలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని, ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న తెలంగాణ గణిత పోరం వారికి అభినందనలు తెలియజేశారు. గణిత పురం వ్యవస్థాపకులు ఫస్టేటి వీరేంద్ర స్వామి మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా గణిత ప్రతిభ పరీక్షలు



నిర్వహిస్తున్నట్లు, 22 డిసెంబర్ గణిత దినోత్సవం సందర్భంగా పాఠశాల స్థాయిలో, మండల స్థాయిలో, జిల్లాస్థాయిలో నిర్వహిస్తూ రాష్ట్ర స్థాయి వరకు విద్యార్థులను తీసుకువెళ్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ప్రతిభాపాటవాళ్ళలో ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా ఏమాత్రం వెనుకంజ గేర్ అనే నిరూపించడమే ఈ ప్రతిభా పరీక్షల ఉద్దేశమని అన్నారు. ఈ సందర్భంగా గణిత ప్రతిభాపాటవ పరీక్షా కృష్ణ పత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్, తెలంగాణ గణితపురం మండల కన్వీనర్ జ్యోతుల పరమేశ్వర రావు, పరీక్షల ఇంచార్జి రీష్మా రెడ్డి తదితరులు ఉన్నారు.

## రైతు వేదికల్లో ప్రపంచ మృత్తిక దినోత్సవం

ఆలేరు, డిసెంబర్ 05(ప్రజా జ్యోతి):
పపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా ఆలేరు మండలంలోని ఐదు రైతువేదికలలో భూసార పరిరక్షణ ఆవశ్యకత , భూసారాన్ని పెంపొందించడానికి రైతులు తీసుకోవాల్సిన చర్యలపై వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కలిపించారు. కొలనుపాక రైతు వేదికలో నిర్వహించిన ప్రపంచ మృత్తిక దినోత్సవం కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు పద్మావతి ,మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ లు మాట్లాడుతూ రైతులు భూసారాన్ని పెంపొందించుకోవాలని, భూసార పరిరక్షణకై భూసార పరీక్షలు, సేంద్రియ ఎరువుల వాడకం,పచ్చిరొట్ట పైరులైన జీలుగ,జనుమా, పిల్లి పెసర పంటల సాగు చేసి భూమిలో కలియదున్నడం,పంట అవశేషాలను తగలబెట్టకుండా భూమిలో కలియదున్నడం వలన భూసారం పెరిగి, భూమిలో మేలు చేసే సూక్ష్మజీవులు పెరిగి మొక్కలకు కావాల్సిన పోషకాలను అందిస్తాయని అన్నారు. ప్రతి ఒక్క రైతు విధిగా భూసార పరీక్ష చేసుకొని తమ భూమిలో ఉన్న పోషకాల స్థాయి ఆధారంగా ఎరువులను వాడుకోవాలని రసాయన ఎరువులను క్రమక్రమంగా తగ్గిస్తూ వాటి స్థానంలో సేంద్రియ ఎరువులను వాడి భూసారాన్ని కాపాడి ఆరోగ్యకరమైన నేలను భవిష్యత్ తరాలకు అందించాలని రైతులకు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ,రైతులు



తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను వంచించి ఏడాది పాలనను పూర్తి చేసుకుంది

### బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి

నల్గొండ డిసెంబర్ 5(ప్రజా జ్యోతి)



ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజాలు వ్యతిరేకిస్తున్నారు. ఎన్నికల సమయంలో సాధ్యం కాని హామీలు,అమలు కాని ఆరు గ్యారంటీలు ఇచ్చినము అని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను వంచించి ఏడాది పాలనను పూర్తి చేసుకుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన ప్రజా వ్యతిరేక విధాలపైన బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నల్గొండ నియోజకవర్గ వ్యాప్తంగా బైక్ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ.. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు,42%ా% హామీలు అమలు చేస్తామని ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకుందని, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించిందని ఆరోపించారు.
జిల్లాలో 2.75లక్షల మంది రైతులు ఉంటే కేవలం 70వేల మందికి మాత్రమే రుణ మాఫీ జరిగిందని, ఇంకా రెండు లక్షల మంది రైతులకు రుణమాఫీ కావాల్సి ఉందన్నారు. రైతులకు, కౌలు



రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేసిందని ఆరోపించారు. ఏడాది గడిచినా ఆడబిడ్డలకు ప్రతినెలా రూ.2500 ఇస్తామని చెప్పి విస్మరించిందని విమర్శించారు. ఏడాదిలో రెండు లక్ష ల నియామకాలు చేపడుతామని చెప్పిందని గుర్తుచేశారు. కల్యాణలక్ష్మి, రూ.లక్షతోపాటు తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. కల్లబొల్లి మాటలతో కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తయ్యిందని, రాబోయే రోజుల్లో గ్యారంటీలు, హామీల అమలుకు బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతామని, ఎప్పటికప్పుడు ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాధగోని శ్రీనివాస్ గౌడ్, బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, బండారు ప్రసాద్, కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, లోకనబోయిన రమణ ముదిరాజ్,బోగరి అనిల్ కుమార్, కంకణాల నాగిరెడ్డి, పగిడి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం పర్యటన భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఐజి సత్యనారాయణ

నల్లగొండ డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి)
నల్లగొండ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన దృష్ట్యా మల్టీజోన్ 2 ఐజి సత్యనారాయణ గురువారం భద్రత ఏర్పాట్లను పరిశీలించారు.





బ్రాహ్మణ వెల్లంల, యన్జి కళాశాల వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్, మెడికల్ కళాశాల వద్ద సభా ప్రాంగణం పరిశీలించి భద్రతా దృష్ట ఎలాంటి వాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సభకు వచ్చే ప్రజలకు, విఐపిలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు పటిష్ట బందోబస్తు భద్రతా ఏర్పాట్లు పై అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐజి వెంట అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్బి డీఎస్పీ రమేష్, నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి, ఎస్బి సిఐ రాఘువరావు, చిట్యాల సిఐ నాగరాజు, నల్లగొండ రూరల్ యస్ఐ సైదా బాబు తదితరులు ఉన్నారు.

## సామాజిక రుగ్మతలు, చట్టాలపై బాలికలు అవగాహన కలిగి ఉండాలి: సిడిపిఓ మమత

మిర్యాలగూడ, డిసెంబర్ 05,( ప్రజాజ్యోతి ): సామాజిక రుగ్మతలు, ప్రత్యేక చట్టాలపై బాలికలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఐ సి డి ఎస్ సిడిపిఓ మమత అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలంలోని దుబ్బ తండా వద్ద ఉన్న బీసీ బాలికల గురుకులంలో ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ బాలల లైంగిక వేధింపుల చట్టం పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. గుడ్ టచ్, బాడ్ టచ్ ల గురించి అవగాహన, బాల్య వివాహాలు తదితర అంశాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చట్టాల పట్ల అవగాహన పెంచుకొని, ఎవరైనా అమర్యాదగా ప్రవర్తిస్తే వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పోలీసులకు సమాచారం అందజేయాలన్నారు. మారుతున్న టెక్నాలజీ తో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యుత్ తో పాటు విద్యార్థులకు అవగాహన పెంచాలని హెల్ప్ లైన్ నెంబర్ ల గురించి తెలియజేయాలని కోరారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను వినియోగించుకొని, పౌష్టిక ఆహారం తీసుకుంటూ, చదువులో ఉత్తమ ప్రతిభ చూపాలని కోరారు. అనంతరం సమాజంలో ఎదుర్కొంటున్న బాలికల సమస్యలపై వ్యాసరచన పోటీ నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉమాదేవి, ఉపాధ్యాయులు నస్రిన్,అజిత, సూపర్వైజర్లు వాణి రాధిక సుశీల హేమా దేవి పద్మ నాజిమా బేగం, బీసీ సంఘం కవిత, అంగన్వాడీ టీచర్ సక్కు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై యువత జాగ్రత్తగా ఉండాలి

### మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్

మునగాల డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి): మునగాల మండలం ఆకుపాముల గ్రామంలో ని బాలుర గురుకుల పాఠశాల మరియు కళాశాలలో సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై గంజాయి డ్రగ్స్ మత్తుపదార్థాలపై పోలీసు కళాబృందంతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి డ్రగ్స్ మత్తుమందులు గుట్కాల వినియోగంపై జరిగే నష్టాలను యువతకు తెలియజేశారు. స్కూల్లలో కళాశాలలో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులు గ్రామాల్లోని యువకులు ప్రస్తుత జనరేషన్లో ఉన్న ఇంటర్నెట్ లాంటి వాటిని సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల వల్ల మోసాలకు గురికా వద్దని బ్యాంకు ఖాతా ఏటీఎం కార్డు వివరాలు ఓటిపి వివరాలు ఇతరులకు తెలియపరచవద్దని, మెసేజ్ లలో వచ్చే బ్లూ కలర్ లింకును అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయకూడదని, సైబర్ నేరాల వల్ల ఏదైనా ఇబ్బంది జరిగితే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని అలాగే ఎవరైనా వేధింపులకు గురిచేసినట్లైతే 100 నెంబర్ కు డయల్ చేసి సమాచారం అందించాలని ఆయన అన్నారు. యువత డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాన్ని నడపవద్దని ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించవద్దని, యువత బెట్టింగ్, జూదం, ఆన్లైన్ లోన్ లకుదూరంగా ఉండాలని ఆయన యువతకు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ, వార్డెన్ నరేష్, కళాబృందం ఇన్చార్జి ఎల్లయ్య, గోపయ్య గురులింగం, కృష్ణ, చారి నాగార్జున మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అడ్డగూడూరు మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చేడే చంద్రయ్య

అడ్డగూడూర్ డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి)
అడ్డగూడూరు మండల కేంద్రంలో కందుకూరి వెంకన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన



మండల కౌన్సిల్లో ఇటీవల కాలంలో మరణించిన కామ్రేడ్ ఫోటు ప్రసాద్ కామ్రేడ్ బాల మల్లేష్ మరణానికి రెండు నిమిషాల పాటు మండల కార్యదర్శి రేకల శ్రీనివాస్ సంతాపాన్ని ప్రకటించారు అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెడే చంద్రయ్య మాట్లాడుతూ అడ్డగూడూరు మండల కేంద్రం ఏర్పాటు జరిగి ఎనిమిది సంవత్సరాలు అవుతున్న గత ప్రభుత్వం సొంత భవనాలు నిర్మించలేదని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బునాది గాని కాల్వ పనులు ప్రారంభించి వెంటనే పూర్తి చేయాలని అన్నారు వచ్చే ఎండాకాలంలో ప్రజలకు తాగునీరు ఇబ్బంది కాకుండా చూడాలని డిమాండ్ చేశారు . రేషన్ కార్డులు మంజూరు చేయాలని,రైతులకు రుణమాఫీ పూర్తిగా అమౌంట్ చేయాలని దొడ్డు రకం వడ్లకు కూడా 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని పత్తికి మద్దతు ధర ఇవ్వాలని అన్నారు . అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సంక్షేమ పథకాలు అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుండాలని అన్నారు . ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రేకల శ్రీనివాస్ జిల్లా సమితి సభ్యులు ఉప్పుల శాంతి కుమార్ మండల కౌన్సిల్ సభ్యులు మండల సహాయ కార్యదర్శి కందుకూరి వెంకన్న సుదర్శన్ రెడ్డి, చేడే నాగేష్ ,సోమయ్య, శ్రీకాంత్, నాగిరెడ్డి యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రజల పక్షాన పోరాడుతున్న నాయకుల పై అరెస్టులను ఖండిస్తున్నాము

### – రేవంత్ పాలన నాటి ఎమర్జెన్సీ రోజులను తలపిస్తుంది –మాజీ జెడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి

హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి): రేవంత్ ప్రభుత్వ వైఫలాలపై ప్రజల పక్షాన పోరాడుతున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను, పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని హుజూర్ నగర్ మాజీజెడ్పిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. అమరవరంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ ప్రభుత్వం పై ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డిలను, పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి ప్రశ్నించే గొంతులను నొక్కాలని చూడడం దుర్మార్గమన చర్య అన్నారు. తెలంగాణలో సిఎం రేవంత్ పరిపాలన చూస్తుంటే ఇందిరాగాంధీ హయాంలో విధించిన ఎమర్జెన్సీ కాలంనాటి రోజులు తలపిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు జైళ్ళు, కేసులు కొత్త ఏమి కాదని, పోలీసులను అడ్డం పెట్టుకొని రాష్ట్రాన్ని పరిపాలించాలనుకోవడం అవివేకమన్నారు. రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నాయకులపై కేసులు పెట్టడం కంటే, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంపై దృష్టిపెట్టాలని లేకుంటే రానున్న రోజుల్లో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు అన్నారు. ఈ సమావేశంలో మండల



ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబీ, మాజీ సర్పంచ్ లు గుజ్జుల సుజాతఅంజిరెడ్డి, రమ్యనాగరాజు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు, మండల నాయకులు ఉస్తేల చిన్న లింగారెడ్డి తదితరులున్నారు.

## ప్రభుత్వ విధానాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరము

### సీ ఎం రేవంత్ రెడ్డికి, మంత్రి కోమటిరెడ్డి కి కృతజ్ఞతలు

### కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె శ్రీనివాసరాజు

నల్గొండ డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి)
ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల నల్గొండ యందు ప్రభుత్వం చేపట్టిన ప్రజా పరిపాలన వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో



నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విధానాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అదేవిధంగా కళాశాలకు అదనపు గదుల నిర్మాణానికి మరియు వాటర్ ప్లాంట్ నిర్మాణం అందించినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో.. అధ్యాపక బృధం మరియు విద్యార్థిని లు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
శుక్రవారం, 06 డిసెంబర్ 2024

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

నాంపల్లి, డిసెంబర్,05(ప్రజా జ్యోతి): మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నాంపల్లి మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి సూచన మేరకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారులకు తిరుమలగిరి స్థానిక మాజీ సర్పంచ్



సంజీవరెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ నాయకులు వీరమల్ల సైదులు గౌడ్, గ్రామ నాయకులు పగిళ్ల వెంకటయ్య, తిరుమణి శ్రీనివాస్, రాంపల్లి మల్లేష్ ,పోగుల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తిరుమణి రామకృష్ణ, ఇరుగు యేసు తదితరులు పాల్గొన్నారు

## సంస్థాన్ నారాయణపురం మాజీ ఎంపీపీ కాటం రాములు మృతి



సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 05, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు కాటం రాములు గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. సర్వేల్ గ్రామానికి చెందిన కాటం రాములు 1995 నుంచి 2000 వరకు సంస్థాన్ నారాయణపురం మండల పరిషత్ అధ్యక్షునిగా కొనసాగారు. ఉమ్మడి రాష్ట్రంలో మండల పరిషత్తులు ఏర్పడిన తర్వాత సంస్థాన్ నారాయణపురం మండలానికి రెండో ఎంపీపీగా కాటం రాములు సిపిఎం పార్టీ నుంచి ఎన్నికై పని చేశారు. మొదటిసారి మండల అధ్యక్షులను డైరెక్ట్ గా ఓట్ల ద్వారా ఎన్నుకున్నారు. రెండోసారి ఎంపీపీలను ఎంపీటీసీల ద్వారా ఎన్నిక చేశారు. సర్వేల గ్రామం నుంచి ఎంపీటీసీగా ఎన్నికై కాటం రాములు ఎంపీపీగా పనిచేశారు. ఆయన మృతి పట్ల వివిధ పార్టీల నాయకులు ప్రజలు సంతాపం వ్యక్తం చేశారు.

## ఎస్సీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించిన అధికారులు.

మునగాల డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):–

మునగాల మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని మండల అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్లో నిల్వ ఉన్న సరుకులను మరియు కూరగాయలను వంటగదిని స్టోర్ రూమ్ ని పరిశీలించి, అనంతరం టాయిలెట్స్ మరియు బాత్రూంలను కూడా పరిశీలించారు. ప్రతి హాస్టల్లో స్కూల్లో తప్పనిసరిగా విద్యార్థులతో కూడిన ఫుడ్ కమిటీ ఏర్పాటు చేయాలని ప్రతిరోజూ వంట కార్యక్రమానికి ముందు వంట తదుపరి కచ్చితంగా స్కూల్ హెడ్ కాని హెడ్మాస్టర్ గాని విద్యార్థులతో పాటుగా పరిశీలించి విద్యార్థులకు భోజనాన్ని అందించాలని ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని వారు అన్నారు. అదేవిధంగా వారు విద్యార్థులతో మాట్లాడు తూ ప్రతి విద్యార్థి భోజనానికి ముందు శుభ్రంగా కాళ్లు చేతులు మీరు తినే ప్లేట్ గ్లాసులను శుభ్రంగా కడుకోవాలని తెలియజేశారు. బాత్రూమ్స్ మరియు టాయిలెట్ స్ ఎప్పటికప్పుడు నీటుగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గణపవరం రోడ్డు నుండి హాస్టల్ వరకు వెళ్లే రోడ్డు వెంట వెలుతురు సరిగా లేవని వారి దృష్టికి రావడంతో వెంటనే పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ తో మాట్లాడి లైట్లు ఏర్పాటు చేయాలని ఆయనకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి వలిగొండ ఆంజనేయులు,ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామారావు హాస్టల్ వార్డెన్ భాస్కర్ పాల్గొన్నారు.



# అమరుల ఆశయాలతో ముందుకెళ్తాం

### –సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్

హుజూర్ నగర్, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి): అమరుల త్యాగాలతో ముందుకెళ్తామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. సిపిఐ రాష్ట్ర అసిస్టెంట్ సెక్రటరీ బాల మల్లేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోటు ప్రసాదుల అకాల మరణాలు సిపిఐ నాయకుల మనసులను కలిచి వేశాయన్నారు. గురువారం హుజూర్ నగర్ సిపిఐ కార్యాలయంలో బాల మల్లేష్, పోటు ప్రసాదుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నమ్ముకున్న కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతం కోసం, పేద ప్రజల అభ్యున్నతి కోసం వారు చేసిన పోరాటాలు, త్యాగాలు వెలకట్టలేనివి అన్నారు. వారి వారి ఆశయాలతో ముందుకెళ్తామని తెలిపారు. వారు రగిలించిన స్ఫూర్తి ప్రతి కార్యకర్త హృదయంలో నిత్యం జలించేలా ఉండాలన్నారు. బాలా మల్లేష్, పోటు ప్రసాదులు కమ్యూనిస్టులుగా జీవిస్తూ, ఎన్నో వేదనలను అనుభవిస్తూ ఆశయాల అభివృద్ధికి నిత్యం శ్రమించారన్నారు. వారి మరణం సిపిఐ పార్టీకి తీరని లోటని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. నివాళి అర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,



ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, యల్లావుల రమేష్, మండవ వెంకటేశ్వర్లు, అనసూర్యమ్మ, ఇందిరాల వెంకటేశ్వర్లు, మామిడి వెంకయ్య, జడ వెంకన్న, జక్కుల రమేష్, చేన్నగాని సైదులు, మామిడి నరసయ్య, కుడి తొట్టి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు,చిన్నారులపై దాడులు అరికట్టాలి

గరిడేపల్లి,డిసెంబర్ 05(ప్రజా జ్యోతి):

మహిళలు,చిన్నారులపై రోజురోజుకీ పెరుగుతున్న దాడులను అరికట్టాలని ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు సుందరి రమాదేవి డిమాండ్ చేశారు. గురువారం



సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళా చట్టాలు అమలు చేయాలని సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల రక్షణలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయాయన్నారు. మహిళలపై హింస నివారణకు ప్రత్యేక చట్టాలు చేయాలని 1999 నవంబరు 25 న ఐక్యరాజ్య సమితి సూచించినా,ఇప్పటి వరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టక పోవడం దురదృష్టకరమన్నారు. మొక్కు బడి ప్రకటనలు,ఏదైనా సంఘటన జరిగినప్పుడు కన్నీరు కార్చడం తప్ప చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలన్న ఆలోచన పాలకులకు లేకపోవడం బాధాకరమన్నారు. మహిళలపై నేరాలలో తెలంగాణ రాష్ట్రం తొమ్మిదో స్థానంలో ఉందని, ప్రతి 26 నిమిషాలకు వేధింపులకు,ప్రతి 34 నిమిషాలకు అత్యాచారానికి మహిళలు బలవుతున్నారన్నారు. మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నా ఐదు శాతం వరకు కూడా శిక్ష వరకు వెళ్ళటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరాల త్రివేణి,సుశీల భూతం సరిత,జుట్టుకొండ లక్ష్మమ్మ,ఆవుల సరోజన, నాగమణి,ఉష,వెంకమ్మ, సైదమ్మ,కోరదల స్వాతి, నెంబరపోయిన వీరమ్మ,ఉష, ఎర్రబోలు నాగమ్మ,ఇండ్ల అనుష,ఆలకుంట్ల అరుణ, యాగ్గడి విజయ,రెడ్డబోయిన జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ కేసులలో జరిమానాలు విధించిన న్యాయమూర్తి

హుజూర్ నగర్, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి): వివిధ నేరాలకు సంబంధించిన కేసులలో నిందితులు న్యాయమూర్తి ఎదుట తమ నేరాలను అంగీకరించడంతో 150 కేసులలో జరిమానాలు విధిస్తూ స్థానిక జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ తీర్పులు చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, రోడ్డు ప్రమాదాలకు కారకులవ్వడం, జూదం ఆడడం, వీధి జగడాలు, వాడకట్టు జగడాలు, స్వల్ప సంఘర్షణలకు పాల్పడడం లాంటి నేరాలలో పాల్గొని కేసులపాలై 150 కేసులలో కోర్టుకు తీసుకురాబడిన నిందితులు గురువారం జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ ఎదుట తమ నేరాలను అంగీకరించి క్షమించమని కోరడంతో న్యాయమూర్తి 150 కేసులలోని నిందితులకు రెండు లక్షల పదకొండు వేల రూపాయలు జరిమానాలు విధించారు. ఈ పైకాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని తీర్పులలో న్యాయమూర్తి పేర్కొన్నారు.

## నేడు నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రుల పర్యటన

హుజూర్ నగర్, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి): నేడు నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిలు పర్యటించనున్నట్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రులు పట్టణంలోని పాతబస్టాండ్, కొత్త బస్టాండ్ పరిశీలన, రూ.8 కోట్లతో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, ఆర్ అండ్ బి డివిజన్ కార్యాలయనికి, రూ.2 కోట్లతో గోవిందపురంలో నిర్మించే బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలన్నారు.

## మహిళలపై హింస నివారణకు ప్రత్యేక చట్టాలు చేయాలి

### ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగేళ్ల వెంకట చంద్ర

మఠంపల్లి డిసెంబర్ 5 ప్రజా జ్యోతి

ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకట చంద్ర ఆధ్వర్యంలో మఠంపల్లి మండల కేంద్రంలో గురువారం మోడల్ స్కూల్ లో సెమినార్ సందర్భంగా జరిగిన సెమినర్లు పాల్గొని మాట్లాడుతున్న ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగేళ్ల వెంకట చంద్ర మాట్లాడుతూ లాటిన్ దేశంలో 1960లో నియంత రాఫిల్ ట్రూకు పాలనకు వ్యతిరేకంగా హీరా బెన్ అను సోదరీమణులు ఉ



ద్యమించిన కారణంగా ఆ మహిళను గొంతుకోసి హత్యగాయించారు 1981 అంతర్జాతీయ మహిళా హింస నిర్మూలన దినోత్సవం నుండి ఆలోచనలు ఏరేపించి 1999 నవంబర్ 25 లో ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ హింస వ్యతిరేక దినోత్సవంగా గుర్తించారు. ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా మహిళలపై అనేక దాడులు దౌర్జన్యాలు పసిపిల్లలపై వృద్ధులపై దాడులు అత్యాచారాలు వేధింపులు జరుగుతున్నాయి ప్రపంచ వ్యాప్తంగా ప్రతిరోజు ప్రతి సెకండ్ మహిళలు హింసకు గురి అవుతున్నారు. ఇటీవల మహిళలపై దాడులు రోజుకు 86% గా ఎన్సిఆర్బి నివేదికలే చెబుతున్నాయి భారతదేశం మహిళలకు భద్రత లేని దేశంగా ప్రపంచ దేశ జాబితాలో చేరుకుంటుందని మేధావులలో ఆందోళనగా ఉందని ఉన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు భేటీ బచావో మహిళా రక్షణ అని చెబుతూ ఆచరణలో అనేక సంఘటనలో నేరస్తులకు కుమ్ముకాస్తూ మహిళ భద్రత చట్టాలను నీరుగారిచే ప్రయత్నాలు చేస్తున్నాయని వారన్నారు. ఇటీవల పని ప్రదేశాలలో సుప్రీంకోర్టు ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఉన్న ప్రభుత్వాలు ఆచరణలో పెట్టటం లేదు ప్రభుత్వమే మహిళలకు రక్షణ కల్పించాలని వారు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సౌజన్య దివ్య విద్యార్థులు డి నందిని డి నాగేశ్వర్ కే రమాదేవి డి త్రివేణి ఎం అఖిల బి నందిని జి శైలజ బి హర్యానారాణి తదితరులు పాల్గొన్నారు.

## బావిలో దూకి తల్లి కుమారుడు ఆత్మ హత్య యత్నం

### –తల్లిని కాపాడిన గ్రామస్తులు –కొడుకు మృతి

హుజూర్ నగర్, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):

బావిలో దూకి తల్లి కుమారుడు ఆత్మ హత్య యత్నం చేసుకున్న ఘటన మండలంలోని లక్కవరం గ్రామంలో చోటుచేసుకుంది. గురువారం హుజూర్ నగర్ ఎస్సై జి. ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని లక్కవరం గ్రామానికి చెందిన రణపంగు నవీన్ కు 2018 సం.రంలో గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన మమతతో వివాహం కాగా, వారికి ఒక కుమార్తె, 11 నెలల కుమారుడు హయన్. భర్త నవీన్ హుజూర్ నగర్ పట్టణంలోని ఓ ప్రైవేట్ హాస్పటల్ నందు కంపౌండర్ గా పనిచేస్తున్నాడు. మమత ఇంటి వద్దనే ఉంటున్నది. నాలుగో తేదీ రాత్రి లకు నవీన్ ఇంటికి వెళ్లి చూడగా కుమార్తె సాన్వి ఒక్కతే ఇంటి వద్ద ఉండగా, భార్య మమత, కుమారుడితో ఇంట్లో లేనందున బయటకు వచ్చి చూడగా మమత, కుమారుడితో కలిసి ఇంటి సమీపంలో గల బావిలోకి దూకిన విషయం తెలుసుకున్న నవీన్ గ్రామస్తులతో కలిసి బావి వద్దకు వెళ్లి మమతను కాపాడగా బాబు నీట మునిగి చనిపోయడు,భర్త నవీన్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసుపై హుజూర్ నగర్ సీఐ జి. చరమంద రాజు దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

